17-06-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 260 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి

## సైప్రస్ లో మోడీ టూర్



**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 16:**

ప్రధాని మోదీ సైప్రస్ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. మోదీ ఎక్కడికి వెళ్లినా ఘన స్వాగతం లభిస్తోంది. సైప్రస్ నికోస్ క్రిస్టోడౌలిడెస్ మోదీకి ఘనస్వాగతం పలికారు. మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారాన్ని(గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మాకరియోస్ III) ప్రదానం చేశారు. డిజిటల్, స్టార్టప్ రంగాల్లో ఇరుదేశాలు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి. ప్రధాని మోదీకి ఇది 23వ అత్యున్నత పురస్కారం..సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు ధన్యవాదాలు తెలిపారు మోదీ. ఇది తనకు లభించిన గౌరవం కాదని 140 కోట్ల మంది భారతీయులకు లభించిన పురస్కారమన్నారు. సైప్రస్ అధ్యక్షుడితో ఉన్నతస్థాయి చర్చల్లో వాణిజ్యం, సాంకేతికత, విద్య, సాంస్కృతిక మార్పిడిలో సహకారాన్ని పెంచుకోవడంపై మోదీ దృష్టి పెట్టారు. ఈ పర్యటన భారత్‌సైప్రస్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, జి7 సదస్సుకు ముందు యూరోపియన్ దేశాలతో దౌత్య సంబంధాలను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

## ఇజ్రాయెల్‌పై అణుదాడి హామీ ఇవ్వలేదు

- ఇరాన్ ప్రకటనను ఖండించిన పాకిస్థాన్



**జయభేరి, న్యూ డిల్లీ జూన్ 16 :**

ఇజ్రాయెల్ ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు.రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టి పారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి

...మిగతాది 2 లో

## కేసుల పేరుతో వేధింపులకు భయపడం


- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం
- జగిత్యాల లో ఎమ్మెల్సీ కవిత



**జయభేరి, జగిత్యాల :**

అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడితే భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. జగిత్యాల నవదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవ వేడుకల సందర్భంగా మహిళలతో కలిసి కుంకుమ పూజలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరినీ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. పింఛన్లు పెంచలేదు..

...మిగతాది 2 లో



# ఇది రైతు భరోసా..

తొలకరి ప్రారంభమై వ్యవసాయ పనులు ముమ్మరమైన తరుణంలో రాష్ట్ర రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. లక్షలాది మంది రైతుల సమక్షంలో 'రైతు నేస్తం' వేదికగా ఆన్‌లైన్ ద్వారా మీట నొక్కి రైతులందరికీ "రైతు భరోసా" నిధులను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 70,11,984 మంది రైతులకు పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నగదు బదిలీ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు.

**జయభేరి, హైదరాబాద్ :**

రైతులతో ముఖాముఖి మాట్లాడే వీలుకల్పించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 1600 వందల రైతు వేదికలకు అనుసంధానం చేసే వీడియో కాన్ఫరెన్స్ విధానానికి ముందుగా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6.4 లక్షల మంది రైతులు పాల్గొన్నారు. ఆడిటోరియంలో ప్రత్యక్షంగా హాజరైన రైతులే కాకుండా రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న లక్షలాది మంది రైతుల సమక్షంలో 1 కోటి 49 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయంగా మీట నొక్కి 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈరోజు తెలంగాణ ప్రజలకు శుభదినం. వచ్చే 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో పడుతాయి అని ప్రకటించారు. ఈ సందర్భంగా రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి.. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, కనీస మద్దతు ధర, బోనస్ చెల్లింపు, రైతు బీమా వంటి రైతు సంక్షేమ కార్యక్రమాలపై గడిచిన 18 నెలల కాలంలో 1 లక్ష కోట్ల రూపాయలకు పైగా వ్యవసాయం రంగంపై ఖర్చు పెట్టామన్నారు. ఈ విషయంలో పైసా పైసా లెక్క చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. "అధికారం చేపట్టే నాటికి లక్షల కోట్ల అప్పులు, ఎన్నో చిక్కుముళ్లు, ఎన్నెన్నో సమస్యలు. అడుగు వేయాలంటే చీకటి పరిస్థితి. అక్కడి నుంచి వెలుగు వైపు రాష్ట్ర ప్రభుత్వాన్ని, రైతాంగాన్ని నడిపించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో రైతులను చైతన్యపరిచి వాణిజ్య పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో అవసరమైన పనిముట్లను అందించి రైతులను ప్రోత్సహించాలి. రైతుల పెట్టుబడికి రెండింతలు లాభం వచ్చినప్పుడే తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ప్రగతి సాధిస్తుంది. పరిశ్రమలు పెట్టే వారికి సబ్సిడీలు, భూములు ఇచ్చినట్టే వ్యవసాయం చేసుకుంటున్న పేద రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలతో పాటు వారికి టెక్నాలజీ బదిలీ చేయాల్సిన అవసరం ఉంది.

...మిగతాది 2 లో



## విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**జయభేరి, విశాఖపట్నం :**

ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు విశాఖలో పర్యటించారు.ఈ నెల 21 తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని చేపట్టనున్న కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా ఐదు లక్షల మంది యోగాడేకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. యోగా డే కోసం చేసిన ఏర్పాట్లను యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎం.టి. కృష్ణబాబు సీఎంకు వివరించారు. బీచ్ రోడ్డు వెంబడి వివిధ ప్రాంతాల్లో చేసిన ఏర్పాట్లను ముఖ్యమంత్రికి విశాఖ జిల్లా కలెక్టర్ హరెంధిర ప్రసాద్ వివరించారు. 607 సచివాలయాల సిబ్బంది ఈ యోగాడే కు హాజరవుతున్న వారిని సమన్వయం చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. యోగా డే కార్యక్రమంలో పాల్గొనే వారితో మాక్ యోగా నిర్వహించాలి. ఉదయం 06:30 నుంచి 08 గంటల వరకు మాక్ యోగా నిర్వహించాలి. ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి సూచించారు. ప్రధాని సహా ముఖ్యులు పాల్గొంటున్న నేపథ్యంలో భద్రతాపరంగా చేసిన ఏర్పాట్లను సీఎంకు అధికారులు వివరించారు.

## ఇరాన్, ఇజ్రాయిల్ వార్.. ఏం జరుగుతోంది

2 లో

## నా అరెస్ట్ తప్పదు.. ఎవర్నీ వదలను



**జయభేరి, హైదరాబాద్, జూన్ 16:**

తెలంగాణ కోసం అనేక సార్లు జైలుకు వెళ్లిన వ్యక్తిని తాను అన్నారు. ఫార్ములా ఈరేస్ అంశం నాలుగు గోడల మధ్య నన్ను విచారించడం కాదన్నారు. అసెంబ్లీ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు చర్చిద్దామని సవాల్ చేశారు. చర్చించే దమ్ము, ధైర్యం లేక రేవంత్ రెడ్డి పారిపోయారన్నారు. వారం కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరైన సమాధానాలు చెప్పారు. పార్ములా ఈ రేసు కేసులో విచారణకు మరోసారి హాజరవుతున్నారు. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. ఇలాంటి విచారణలకు బీఆర్ఎస్ బెదిరిపోదని ఎన్ని కుట్రలైనా చేసుకోవాలంటూ సవాల్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇది రైతు భరోసా..

వ్యవసాయానికి ఏటా 17 వేల కోట్ల రూపాయలు ఉచిత విద్యుత్ కోసం ఖర్చు చేస్తున్నాం. సోలార్ విద్యుత్ కు మారితే వ్యవసాయం ఉచితమే కాదు.. సోలార్ విద్యుత్ ద్వారా నెలకు రెండుమూడు వేల ఆదాయం ఆడబిడ్డలకు వచ్చే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. సోలార్ పంపు సెట్ల వల్ల ప్రయోజనాలను రైతులకు వివరించాల్సిన అవసరం ఉంది. ధరణిని అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వం రైతులను ముప్పుతిప్పలు పెడితే, ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చి అండగా నిలబడ్డాం. గ్రామ సభలు పెట్టి రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా తొలి ఏడాదిలో 60 వేల ఉద్యోగ నియామకాలు, మహిళల సాధికారత, ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం వంటి ఎన్నో అంశాల్లో ముందుకు వెళ్లాం. ప్రతి శాఖను ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం. చిన్న చిన్న తప్పులు ఎక్కడైనా దొర్లినా సరిదిద్దుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నాం. ఈరోజు తెలంగాణ ప్రజలకు శుభదినం. వచ్చే 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో పడుతాయి.." అని ముఖ్యమంత్రి రైతుల హర్షధ్వానాల మధ్య అనేక అంశాలను వివరించారు.

## నా అరెస్ట్ తప్పదు..

ఒకసారి కాదు వందసార్లైనా జైలుకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ విచారణలు, కమిషన్ల వలన, రాజకీయ వేధింపుల వలన వెనక్కి తగ్గేదేలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలు మోసాన్ని ఎండబెట్టడంలో తమను ఇవేవీ ఆపలేవని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో, డిక్లరేషన్ల పేరుతో ప్రజలకు చేసిన దగాను ఎండగడుతూనే ఉంటమని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలైనా చేసుకో రేవంత్ రెడ్డి అంటూ సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ సవాల్ చేశారు. ఫార్ములా ఈ రేసు కేసులో విచారణకు హాజరయ్యే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. తెలంగాణ ప్రజల కోసం ఒకసారి కాదు వందసార్లు అయినా జైలుకు వెళ్తానని చెప్పుకొచ్చారు. ఒకటి కాదు వెయ్యి కేసులు పెట్టుకున్నా తెలంగాణ ప్రజల తరఫున కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వానికి బీఆర్ఎస్ శ్రీరామ రక్ష అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ రేసుకు సంబంధించి పూర్తి అవగాహన ఉన్నందున మరోసారి విచారణకు రావాలని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ నోటీసులు ఇచ్చారు కేటీఆర్‌తో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. ఇందులో నిధుల చెల్లింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణలతో ఏసీబీ విచారణ చేపట్టింది. ఇప్పటికే ఈ కేసులో ప్రత్యేకప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ ఎన్ రెడ్డిని అధికారులు ప్రశ్నించారు. లండన్‌లో ఉన్న ఫార్ములా ఈ ఆపరేషన్స్ ఎఫ్ఓను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రశ్నించారు. తనను అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తారని తెలుసన్నారు మాజీ మంత్రి కేటీఆర్. తనకు జైలు కొత్తేమీ కాదన్నారు. .కేటీఆర్‌ను కూడా ఇప్పటికే ఒకసారి ఏసీబీ అధికారులు విచారించారు. ఇప్పుడు మరోసారి విచారణకు రావాలనీగతనెల 29న నోటీసులు జారీ చేశారు. తాను విదేశాల్లో ఉన్నందున ఆ తేదీల్లో విచారణకు రాలేకపోతున్నాననీ అధికారులకు సమాచారం ఇచ్చారు. తిరిగి వచ్చిన తర్వాత దర్యాప్తునకు వస్తాని స్పష్టం చేశారు. దీంతో ఆయన విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వవాత మరోసారి నోటీసులు జారీ చేశారు. దీంతో ఇవాళ విచారణకు హాజవుతున్నారు. 6 జనవరి 2025 న ఏసీబీ మొదటి సారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## ఇజ్రాయెల్‌పై అణుదాడి హామీ ఇవ్వలేదు

ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. 'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి మామీ ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు.ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

## కేసుల పేరుతో వేధింపులకు భయపడం

మహిళలకు 2,500 ఇవ్వలేదు.. ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందన్నారు. హామీల అమలు పై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని తెలిపారు. మా పార్టీ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావులకు నోటీసులు ఇచ్చి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందని తెలిపారు. మొన్ననే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ విచారణ చేసిందని, ఈరోజు కేటీఆర్ ఏసీబీ విచారిస్తోందని తెలిపారు. మేం వేధింపులకు భయపడే వాళ్ళం కాదు.. కేటీఆర్ విచారణకు హాజరయ్యారని చెప్పారు. కేటీఆర్ విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ భవన్ తాళం వేయడం దుర్మార్గమన్నారు. మా కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమని తెలిపారు. మా పార్టీ లోపాలను సవరించుకుంటాం.. మా మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామని తెలిపారు. యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా...రైతులందరికీ ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బలవంతంగా నీరా కేఫ్ మూసివేత

✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 16 :

హైదరాబాద్‌లో పోలీసులు మరోసారి అత్యుత్సాహం చూపించారు. తెలంగాణ భవన్ సమీపంలో బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 12లో ఉన్న నిలోఫర్ కేఫ్‌ను ఉన్నపళంగా మూసివేయించారు. కేఫ్ లోపల ఛాయ్ తాగుతున్న కస్టమర్లను కూడా బలవంతంగా బయటకు నెట్టుకొచ్చి అక్కడి నుంచి పంపించేశారు.ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విచారణ భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్యకర్తలు నిలోఫర్ కేఫ్ దగ్గర గుమిగూడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అత్యుత్సాహం చూపించారునిలోఫర్ కేఫ్‌లో ఛాయ్ తాగుతున్న వారిని బలవంతంగా బయటకు పంపించేశారు. అనంతరం కేఫ్‌ను మూసివేశారు. దీన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాను కూడా అక్కడి నుంచి పంపిచేశారు. అలాగే కేఫ్ సమీపంలో కనిపించిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

# ఇరాన్, ఇజ్రాయిల్ వార్.. ఏం జరుగుతోంది

ఇరాన్‌పై దాడులకు ఆ దేశ అణు కార్యక్రమాలే కారణమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చెప్పారు. అవి తమ దేశ మనుగడకు ముప్పు అని తెలిపారు. కానీ దీని వెనుక ఇరాన్‌లో ప్రభుత్వాన్ని మార్చడమనే విస్తృత లక్ష్యం కూడా ఉన్నట్టుంది.ఈ దాడుల వల్ల ఉత్పన్నమయ్యే వరుస పరిణామాలు ప్రజలలో అశాంతిని రేకెత్తించి ఇరాన్ పాలకుల పతనానికి దారితీస్తాయని ఆయన ఆశిస్తున్నారు.




ఇరాన్ ప్రజలు కలిసి రావాల్సిన సమయం ఆసన్నమైంది, మీ గర్వించదగ్గ చరిత్రను తలుచుకొని, ఈ క్రూరమైన, కఠినమైన ప్రభుత్వం నుంచి స్వేచ్ఛ కోసం పోరాడాలి" అని పిలుపునిచ్చారు.ఇరాన్ ఆర్థిక దుస్థితి, భావప్రకటన స్వేచ్ఛ కొరవడటం, మహిళలు, మైనారిటీ వర్గాల హక్కులను పరిమితం చేయడంపై చాలామంది ఇరాన్ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు.ఇజ్రాయెల్ దాడి ఇరాన్ నాయకత్వానికి నిజమైన ముప్పుగా పరిణమిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్, ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు మరణించారు. అయితే, ఇజ్రాయెల్ దాడులు ఇంకా ముగియలేదు.ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలు, లక్ష్యాలపై దాడి చేసినట్లు రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది.ఇరుదేశాలు దాడులకు దిగడంతో , పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరాన్ క్షిపణి దాడుల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు "మరికొన్ని దాడులు చేస్తాం" అని హెచ్చరించారు.ఇరాన్‌లోని కొందరు నాయకులను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకోవచ్చు. ఈ దాడులు ఇరాన్ ప్రభుత్వాన్ని కదిలించి, ప్రజలు పాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని ఇజ్రాయెల్ ఆశిస్తూ ఉండవచ్చు. నెతన్యాహు కోరుకుంటున్నది ఇదే.కానీ ఇదొక జూదం చాలా పెద్దది. ఎందుకంటే, అటువంటిది జరుగుతుందని స్పష్టమైన సంకేతం లేదు. నిరసనలు ప్రారంభమైనప్పటికీ, ఇదంతా ఎక్కడికి వెళుతుందో తెలియదు.ఇరాన్‌లో సైన్యాన్ని, ఆర్థిక వ్యవస్థను నియంత్రించే వారి చేతుల్లోనే నిజమైన అధికారం ఉంది. ఇందులో ఎక్కువగా ఐఆర్‌జీసీకి చెందిన వారు, ఇతర ఎన్నిక కాని గ్రూపుల వారున్నారు. వారు ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవలసిన అవసరం లేదు, ఎందుకంటే, అది ఇప్పటికే వారి చేతుల్లో ఉంది. వారు మరింత దూకుడుగా స్పందించవచ్చు.ప్రస్తుత సంక్షోభానికి మరొక ఫలితం ఏమిటంటే, ఇరాన్ ప్రభుత్వం కూలిపోయి, దేశాన్ని గందరగోళంలో పడేయవచ్చు. ఇరాన్‌లో దాదాపు 9 కోట్ల జనాభా ఉంది, కాబట్టి ఇక్కడి విషయాలు మిడిల్ ఈస్ట్ అంతటా ప్రభావాన్ని చూపవచ్చు.ఇరాన్‌లో తిరుగుబాటు వచ్చి, కొత్త, స్నేహపూర్వక ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఇజ్రాయెల్ ఆశిస్తున్నట్లు కనిపిస్తోంది.కానీ పెద్ద ప్రశ్న ఏమిటంటే ఎవరు అధికారం చేపడతారు?.ఇటీవలి సంవత్సరాలలో ఇరాన్ ప్రతిపక్షాలు విడిపోయాయి.2022లో "స్త్రీ జీవితం, స్వేచ్ఛ" పేరుతో సాగిన ఉద్యమంలోని నిరసనలు ఇరాన్‌ను కుదిపేశాయి. దీంతో ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యతిరేక గ్రూపులను, వ్యతిరేక గళాలను ఏకం చేయడానికి కొంతమంది ప్రతిపక్ష నాయకులు ప్రయత్నించారు. అయితే, వారి ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఉద్యమానికి ఎవరు నాయకత్వం వహించాలి? ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏ విధమైన వ్యవస్థ ద్వారా భర్తీ చేయాలి? అనే దానిపై వారిలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.ఇరాన్‌ను నడిపించడానికి అక్కడి కొన్ని ప్రతిపక్ష గ్రూపులను లేదా వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయాలుగా చూడవచ్చు.ఇరాన్ మాజీ క్రౌన్ ప్రిన్స్ రెజా పహ్లావి ఇందుకు ఒక ఉదాహరణ.1979 ఇస్లామిక్ విప్లవం సమయంలో ఆయన తండ్రి షాను అధికారం నుంచి తొలగించారు. రెజా పహ్లావి ప్రస్తుతం ఇరాన్ బయట నివసిస్తున్నారు. ఇతర దేశాల మద్దతు కోసం ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో రెజా ఇజ్రాయెల్‌ను కూడా సందర్శించారు .కొంతమంది ఇరానియన్లు రెజాకు మద్దతు ఇస్తున్నప్పటికీ, అది ఇరాన్ ప్రభుత్వంలో త్వరగా మార్పు తీసుకురావడానికి తగినంత బలంగా ఉందో లేదో స్పష్టంగా లేదు.ఇరాన్‌ను నడిపించడానికి అక్కడి కొన్ని ప్రతిపక్ష గ్రూపులను లేదా వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయాలుగా చూడవచ్చు. బహిష్కరణకు గురై, ప్రవాసంలో ఉంటున్న ముజాహిదీన్‌ఇ ఖల్క్ (ఎంఈకే) అనే ఒక ప్రతిపక్ష గ్రూపు కూడా ఉంది. వారు ఇరాన్ ఇస్లామిక్ ప్రభుత్వాన్ని దించాలని కోరుకుంటున్నారు కానీ, రాచరిక పాలనను వ్యతిరేకిస్తున్నారు.ఎంఈకే ఒక వామపక్ష ముస్లిం గ్రూపుగా ప్రారంభమైంది, ఇరాన్ మాజీ రాజు (షా)ను తీవ్రంగా వ్యతిరేకించింది.1979 విప్లవం తర్వాత ఈ గ్రూపు ఇరాక్‌కు వెళ్లింది, 1980లలో జరిగిన ఇరాన్‌ఇరాక్ యుద్ధంలో సద్దాం హుస్సేన్ పక్షాన నిలిచింది. ఈ నిర్ణయం వల్ల చాలామంది ఇరానియన్లు ఎంఈకే గ్రూపును వ్యతిరేకించారు.ఎంఈకే ఇప్పటికీ చురుకుగా ఉంది.అమెరికాలో ముఖ్యంగా డోనల్డ్ ట్రంప్‌కు దగ్గరగా ఉన్న కొందరితో స్నేహం ఉంది. ట్రంప్ మొదటి పదవీకాలంలో మైక్ పాంపియో, జాన్ బోల్టన్, రూడీ గియులియాని వంటి సీనియర్ యూఎస్ అధికారులు ఎంఈకే కార్యక్రమాలలో ప్రసంగించారు.అయితే, ఈ గ్రూపుకు ఇప్పుడు వైట్‌హౌస్‌లో తక్కువ ప్రభావం ఉన్నట్లు కనిపిస్తోంది. కొన్నిపార్టీలు లౌకిక ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటుండగా, మరికొన్ని పార్లమెంటరీ రాచరికానికి మద్దతు ఇస్తున్నాయి.ఇక, జూన్ 13 దాడులపై ఇప్పుడే ఓ అంచనాకు రాలేం. గత సంవత్సరం కూడా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పోరాటం జరిగింది. దాన్ని ప్రభుత్వాన్ని దించడానికి ఒక అవకాశంగా ఇరానియన్లు భావించినట్లు బలమైన సంకేతాలు కనిపించలేదు.ఇజ్రాయెల్‌లోని అనేక లక్ష్యాలను ఇరాన్ ఛేదించినప్పటికీ, దానికి అంత మంచి అవకాశాలు ఉన్నట్లు అనిపించడం లేదు. అమెరికాతో మళ్లీ చర్చలు ప్రారంభించి, ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నించడం ఇరాన్‌కు సురక్షితమైన మార్గం అని కొంతమంది భావిస్తున్నారు.కానీ, ఇరాన్ నాయకులకు ఇది ఇబ్బందికరం. ఎందుకంటే, ట్రంప్ డిమాండ్ మేరకు చర్చలకు వస్తే, వారు ఓటమిని అంగీకరించినట్లేనని అనుకుంటారు.ఇరాన్‌కు ఉన్న మరో ప్రత్యామ్నాయం ఏమిటంటే, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా దానిపై దాడి చేస్తూ ఉండటం. ప్రస్తుతం వారు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నది ఇదే అనిపిస్తోంది. ప్రతీకారం తీర్చుకుంటామని తమ మద్దతుదారులకు ఇరాన్ నాయకులు హామీ ఇచ్చారు. అలాగే కొనసాగిస్తే, ఇజ్రాయెల్ ప్రతిస్పందన దాడులకు దిగవచ్చు.ఆ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ గతంలో కూడా బెదిరించింది. కానీ, అదంత సులభం కాదు, అలా చేస్తే అమెరికాను నేరుగా ఈ వివాదంలోకి లాగినట్లవుతుంది, ఈ పరిణామం తలెత్తకుండా ఇరాన్ నిజంగా నివారించాలనుకుంటోంది.ఈ ప్రత్యామ్నాలు ఏవీ సులభం కాదు, ఫలితాలు ఎలా ఉంటాయో తెలుసుకోవడం కష్టం. పరిస్థితులు ఇప్పటికీ అనిశ్చితంగానే ఉన్నాయి. స్పష్టంగా కనిపించే వరకు పూర్తి ప్రభావం తెలియదు.

**1979 విప్లవం తర్వాత ఈ గ్రూపు ఇరాక్‌కు వెళ్లింది, 1980లలో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో సద్దాం హుస్సేన్ పక్షాన నిలిచింది. ఈ నిర్ణయం వల్ల చాలామంది ఇరానియన్లు ఎంఈకే గ్రూపును వ్యతిరేకించారు.ఎంఈకే ఇప్పటికీ చురుకుగా ఉంది. అమెరికాలో ముఖ్యంగా డోనల్డ్ ట్రంప్‌కు దగ్గరగా ఉన్న కొందరితో స్నేహం ఉంది.**

## వైద్య కళాశాలల పనులపై కార్యాచరణ ప్రణాళిక

- కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ
- మూడేళ్లలో అన్ని కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో ఉండాలి
- నర్సింగ్ కళాశాలల్లో ఆప్షనల్‌గా జపనీస్ ఉండాలి...
- వైద్యారోగ్య సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
- ప్రతి నెల వైద్యారోగ్య, విద్యా శాఖలపై సమీక్ష

✍ జయభేరి, హైదరాబాద్:



రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి... ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు... ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, వైద్యారోగ్య శాఖ డైరెక్టరేట్ డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ సహకారం

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనా తీరు, కేబినెట్ సమావేశాల నిర్వహణ, ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన వెల్లడించిన వివరాలు తీవ్ర చర్చకు దారి తీశాయి. తన పార్టీ నిబద్ధతను, రాజకీయ ప్రత్యర్థులపై తన వైఖరిని స్పష్టం చేస్తూ.. మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్ చాట్‌లో ఈటల కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పాలనా విధానం ఎలా ఉండేదో ఈటల రాజేందర్ తన అనుభవాలను పంచుకున్నారు. 'కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి పదిహేను రోజులకొకసారి తప్పనిసరిగా కేబినెట్ సమావేశం జరిగేది. మంత్రులుగా మేము తీసుకున్న చిన్నపాటి నిర్ణయాలను కూడా కేబినెట్ ముందు ఉంచండి, కేబినెట్ అనుమతి తీసుకోండి అని ఆయన మాకు పదేపదే సూచించేవారు' అని ఈటల గుర్తు చేసుకున్నారు. ఇది గత ప్రభుత్వంలో పాలనా వ్యవహారాల్లో పారదర్శకత, సమిష్టి నిర్ణయాలకు ప్రాధాన్యత ఇచ్చేవారనడానికి నిదర్శనంగా ఆయన చూపారు.కాళేశ్వరం ప్రాజెక్టు వంటి భారీ ప్రాజెక్టుల విషయంలోనూ ఇదే విధానం ఉండేదని ఈటల స్పష్టం చేశారు. 'కాళేశ్వరం మీద కూడా ప్రతీ చిన్న విషయాన్ని కేబినెట్లో కూలంకుషంగా చర్చించాము' అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న విచారణ, ప్రభుత్వాల మధ్య విమర్శల నేపథ్యంలో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కాళేశ్వరం అంశంపై తాను, కేసీఆర్, హరీష్ రావులు విచారణ కమిషన్ ముందు ఒకే మాట చెప్పామనడం సరికాదని, నాటి నిర్ణయాలు సమిష్టిగా తీసుకున్నవేనని ఈటల వివరించారు. కుంగిన పిల్లర్లను బాగు చేయించకుండా రైతుల నోట్లో మట్టి కొట్టవద్దని, మేడిగడ్డ బ్యారేజీని తక్షణమే పునరుద్ధరించి, రైతులకు భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈటల రాజేందర్ తన రాజకీయ వైఖరిని స్పష్టం చేస్తూ.. కేసీఆర్‌ను రాజకీయ ప్రత్యర్థిగానే చూస్తానని పునరుద్ఘాటించారు. 'భూలోకంలో నాకు నరకాన్ని చూపిన వ్యక్తి కేసీఆర్' అని బీఆర్ఎస్‌లో తన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.

# నారాయణ పాఠశాలలో యదేచ్ఛగా పాఠ్యపుస్తకాల విక్రయాలు

■ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారన్న ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్

**జయభేరి, షాద్ నగర్, జూన్ 16 :**




రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నారాయణ పాఠశాలలో యదేచ్ఛగా పుస్తకాలు విక్రయాలు చేస్తున్నారని విషయం తెలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం పాఠశాలని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడిన ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు ఇక్కడే కొనాలి అని ఒత్తిడి చేస్తున్నారు అనే విషయాన్ని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ.. పాఠశాలలోనే యూనిఫామ్ కూడా అమ్మడం వళ్ళ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఆర్థికంగా ఇబ్బందిగా మారింది విద్యా అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. నారాయణ పాఠశాల ఒక కమర్షియల్ బిల్డింగ్ కామర్షియల్ బిల్డింగ్ లో పాఠశాల నడపడానికి అనుమతి ఎలా ఇచ్చారో విద్యా అధికారులు చెప్పాలని ప్రశ్నించారు .ఆ బిల్డింగ్ పైన కమర్షియల్ బిల్డింగ్ అని రాసుంది అధికారులు అనుమతి ఎలా ఇచ్చారు అన్నది అర్థం కాని పరిస్థితి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, మంచి మౌలిక వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పుకుంటాయి. కానీ ఈ సౌకర్యాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఫీజులలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా, ప్రవేశ రుసుము, రవాణా రుసుము, కార్యకలాప రుసుము, నోట్ బుక్స్, యూనిఫామ్‌లు, పుస్తకాల కోసం అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చులు మధ్యతరగతి తక్కువ ఆదాయ కుటుంబాలకు భరించలేని స్థాయిలో ఉంటాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివశంకర్,వినయ్, అశోక్, తరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి ఎన్నో సంస్కరణలు

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 16 :**

దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి బిజెపి ప్రభుత్వం ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసిందని జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మహేష్‌గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమాన్ని మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిలుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు। ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల పాలన కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండాలని, జెన్ధన్ యోజన పథకం ద్వారా జీరో అకౌంట్ ఇప్పియడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, కందుకూరి చలమయ్య, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, బీనారం కనకయ్య, ఆకుల భాస్కర్, ఆకుల శీను, మోత్కుపల్లి బిక్షపతి ,మేకల పాండు యాదవ్, రాము నాయక్, రేణిగుంట భాస్కర్, కందుకూరి వేణు, దుడుక బాబు పాల్గొన్నారు.



## నూతన అధ్యక్షుడిగా మాస శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్ మాల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రముఖ దళిత ఉద్యమ నేత మాస శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం వ్యవస్థాపకులు, సీనియర్ నాయకుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నిక ప్రక్రియలో సంఘ సభ్యులంతా శేఖర్ మాస నాయకత్వాన్ని బలపరుస్తూ తమ అధ్యక్షుడిగా ఏకవాక్య తీర్మానంతో ఆమోదించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ అనాదిగా ఐక్యతకు, అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తున్న చిల్కానగర్ మాల సంక్షేమ సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక అనడాన్ని విలువైన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. సంఘం అభివృద్ధి, సంఘం సభ్యుల ఐక్యత తన ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో మాలల ప్రాతినిధ్యం కోసం పోరాడుతున్నట్లు చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కోశాధికారిగా కోంద్ర కనకరాజు, ఉపాద్యాక్షులుగా అనుముల వీర ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కోంద్ర రాములు, పడిగం రామ్ నరసయ్య, నక్క సుందర్, కొంగర రామచంద్రం, దేవుళ్ళ పురుషోత్తం, పొడి శెట్టి కృష్ణ, రామకృష్ణ, థామస్, బెజ్జం రవికుమార్, మాస దామోదర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు ఆగం చేసి, ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 16 :**



పదేండ్లు ఆలేరు ను ఆగం చేసి, ఇప్పుడు మళ్ళీ అభివృద్ధిని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి లు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్లు పాలించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి దంపతులు పూర్తిగా ఆలేరు నియోజకవర్గ సంక్షేమ అభివృద్ధిని విస్మరించారని ,అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు వారిని తిరస్కరించాలని అన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలోనే వివిధ అభివృద్ధి పనుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వము నుండి 1500 కోట్ల నిధులు మంజూరు చేయించడం, ఇటీవల తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడం విప్ బీర్ల ఐలయ్యకు మరింత ఆదరణ పెరగడంతో గొంగిడి దంపతులకు నిద్ర పట్టడం లేదని అన్నారు. అందుకే ఉద్దేశపూర్వకంగా ఆలేరు సమగ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే కొత్త నాటకాలను తీశారని, ప్రభుత్వ విప్ ఐలయ్య కృషితోనే మెడికల్ కాలేజ్ మంజూర అయిందని, ఆ భవన నిర్మాణానికి సంబంధించి యాదగిరిగుట్ట పట్టణానికి సమీపంలోనే భూమి కేటాయింపులు జరిగాయని, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల స్టంట్ లో భాగంగా బీఆర్ఎస్ అనేక జీవోలు విడుదల చేసిన విషయం తెలిసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు ఎలుగల వెంకటేశం, దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, సోన్నాయిల రఘు, మల్లేశం, వినోద్ నాయక్, రమేష్, శ్రీనివాస్, కనకరాజు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు టాక్సీ లేని వాహనాలకు జరిమానా



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 16 :**

రోడ్డు టాక్సీ చెల్లించని వాహనాలకు జరిమానా విధించినట్లు అసిస్టెంట్ ఎం వి ఐ శ్రీకాంత్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పలు వాహనాలను తనిఖీ చేసి రోడ్డు టాక్స్ లేని వాహనాలపై జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవర్ లోడ్ వాహనాలపై చర్యలు తీసుకుంటామని, స్కూల్ బస్సులు ఫిట్నెస్ చేయించుకోవాలని లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టిఏ పోలీసులు పాల్గొన్నారు.

## బూత్ లో ఐదు చెట్లు నాటండి

■ తల్లి పేరు మీద ఒక మొక్క నాటిన బీజేపీ మండల అధ్యక్షుడు



**జయభేరి, గజ్వేల్, జూన్ 16 :**

జిల్లా ఆదేశాల మేరకు ప్రతీ బూత్ లో 5 చెట్లు నాటాలనే నినాదంతో సోమవారం వర్గల్ మండలంలోని అంబర్ పెట్ గ్రామంలో తల్లి పేరు మీద ఒక చెట్టు నాటే కార్యక్రమాన్ని గ్రామ బూత్ అద్యక్షులు చిలువేరి శ్రీపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇర్రి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, ఉపాధ్యక్షులు జంగం యాదగిరి, మాజీ బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఉపాధ్యక్షులు జలిగామ శంకర్ గౌడ్, బొర్ర సంజీవులు, నాగమల్లేష్, శ్రీరాం మల్లేష్, పరమేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి - నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన స్ఫూర్తి విద్యార్థులు

**జయభేరి, మేడ్చల్ :**



జాతీయస్థాయిలో నిర్వహించే ఐఐటి, నీట్ ప్రవేశ పరీక్షల్లో మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. 2024 25 విద్యా సంవత్సరంలో స్ఫూర్తి జూనియర్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసి ఐఐటి జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 826 ర్యాంకుతో మేడ్చల్ మండలం రాజ బొల్లారం తండా గ్రామానికి చెందిన కరంతోడ్ బబ్లు నాయక్ ఐఐటి ఖరగ్ పూర్ లో మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించారు. స్ఫూర్తి జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూప్ పూర్తిచేసుకుని నీట్ ప్రవేశ పరీక్షల్లో శ్రీ వైష్ణవి, ఎస్. వైష్ణవి, శ్రీనిధి, విష్ణువర్ధన్ రెడ్డి లు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచిర్యాంకులను సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం సోమవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్ లు మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో ఐఐటి తో పాటు నీట్ ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులను సాధించడం అభినందనీయమని అన్నారు. కళాశాల యాజమాన్య సభ్యుల కృషితో అధ్యాపకుల ఉత్తమ బోధనతో విద్యార్థుల పట్టుదలతో ఇలాంటి గొప్ప ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. మేడ్చల్ పట్టణంలో ఇలాంటి ర్యాంకులు సాధించడం స్ఫూర్తి కళాశాలకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మండలంలో ఎంపి ఈటల పర్యటన



**జయభేరి, మేడ్చల్ మల్కాజిగిరి:**

మేడ్చల్ మండలం శ్రీ రంగవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపీ ఈటల రాజేందర్ సందర్శించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంపి మాట్లాడుతూ సిటీకి కూతవేటు దూరంలో ఉండి, మేడ్చల్ మున్సిపాలిటీలో కలపబడ్డ గ్రామాలు రావల్ కోల్ తండా, సైదోని గడ్డ తండా. ఈ తండాలో అంగన్వాడి కేంద్రాలను డ్రైనేజీ సమస్యలను పరిశీలించాను. రోడ్డు మీద నుండి లోపలికి రావడానికి లైట్లు లేవు. ఇది ఈ తండా దుస్థితి. అనేక సంవత్సరాలుగా ఈ గ్రామం మురికినీళ్ళన్నీ పంట పొలాల మీదకు పోతున్నాయి. ఆ నీళ్లు పారుతుంటే దుర్గంధంతో వరికోసే సమయంలో మిషన్లు రావడం లేదు. మురికి కాలువ సమస్యలు తీర్చాలని, తండా లోపలికి రావడానికి లైట్లు పెట్టించాలని గ్రామస్తులు కోరారు. వీళ్ళు గెలిపించిన ఎంపీగా తప్పకుండా సమస్య అతి తొందరలో పరిష్కారం చేస్తామని మాట ఇచ్చానని అన్నారు.

## నరేంద్రమోదీ పాలనలో దేశం అభివృద్ధి

■ మేడ్చల్ లో బీజేపీ సంకల్ప సభ - జల్లి శైలజ

**జయభేరి, మేడ్చల్ :**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ అన్నారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దేశ ప్రజలకు అందించిన విజయాలు రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ మరియు దేశ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవీందర్ గౌడ్ విచ్చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిలు కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులు మైసరి రాజు, సర్వేశ్వర రెడ్డి, రాగం అర్జున్, బొజ్జ రాఘవ రెడ్డి, రతన్ రాథోడ్,బొజ్జ వంశీ రెడ్డి, అవినాష్ చారి, దోసది రామచంద్ర రెడ్డి, కిస్టాపూర్ అర్జున్, దగ్గు రాజు, డీ.సాయి, కొండం ఆంజనేయులు ముదిరాజ్, బండి విష్ణు గౌడ్, హేమలత రెడ్డి, అనిత, సాకరబోయిన వెంకటేష్, మామిళ్ళ నర్సింగ్ రావు, పురుషోత్తం, మహేష్ గౌలికర్, మహేష్, పోతూ హరిబాబు రెడ్డి, గోపు నాగరాజ్, జకట బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.


## నూతన కార్యవర్గానికి నియామకపత్రాలు



**జయభేరి, మేడ్చల్ :**

బీజేపీ శ్రేణులు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ బీజేపీ నూతన పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయగా ఆదివారం ఎంపీ ఈటల ఆయన నివాసంలో నియామకపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, జిల్లా నాయకులు మోహన్ రెడ్డి, కృష్ణగౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్, సరస్వతి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శులు కృష్ణా, ఉపాధ్యక్షులు మలిగే శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## మేడ్చల్ మున్సిపాలిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**జయభేరి, మేడ్చల్ :**

భారతీయ జనతా పార్టీని బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ అన్నారు. సోమవారం మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిలు గా కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులుగా సర్వేశ్వర రెడ్డి, మైసరి రాజు, పెంజర్ల మల్లేష్ యాదవ్, కోశాధికారిగా తాళ్ళపల్లి ఉపేందర్ గుప్త, కార్యదర్శులుగా బండి విష్ణు గౌడ్, బొక్క సురేందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దోసడీ రామచంద్ర రెడ్డి, దగ్గు రాజు, డీ.సాయి, వెంకటేష్ ముదిరాజ్, నవీన్, సాటి వేంకట శ్రీనివాస్ వంజరి, జకట బాలకృష్ణ ,శ్రీపాల్ రెడ్డి, నర్సింగ్, దశరథ, శోభా రెడ్డి ,పద్మాక్షి ,శ్రీమాన్, గౌతమ్ ను ఎన్నుకోవడం జరిగింది.

## పుణె ప్రమాదంలో నాలుగుకు చేరిన మృతులు



**జయభేరి, పూణె, జూన్ 16:**

మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఇంద్రాణి నదిపై ఉన్న పురాతన వంతెన) కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మరో 51 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పుణె ఇంద్రాయణి నదిపై ఉన్న వంతెన పాత కట్టడం. ఇది శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడి కుండ్మాల గ్రామం సమీపంలోని నదిపైన ఉన్న కట్టడం ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో వంతెన కూలిపోయింది.ఈ సంఘటన పూణే నుండి 30 కి.మీ దూరంలో ఉన్న ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన తలేగావ్‌లోని కుండ్ మాలా సమీపంలో జరిగింది. ఇది సహజ సింక్‌హోల్స్, లోయలు, ప్రత్యేకమైన రాతి నిర్మాణాలకు ప్రసిద్ధి చెందింది. ఉప్పొంగుతున్న నదిని చూడటానికి పాత వంతెన పైకి ఒక్కసారిగా 125 మంది గుమి గూడారు. అయితే వరద ప్రవాహం ధాటికి వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో గతంలోనే వంతెనపై రాకపోకలు నిలిపివేయడం జరిగింది. అయితే వరద ప్రవాహాన్ని చూడడానికి బ్రిడ్జిపై ప్రజలు గుమిగూడటంతో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, గ్రామస్తులు, విపత్తు సహాయ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. కింద శిథిలాల కింద పడి మృతి చెందిన వారి డెడ్‌బాడీలను వెలికి తీశారు. గాయపడిన వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. వంతెన కూలిన ఘటనపై దేవేంద్ర ఫడ్నవీస్ తో ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడారు. మృతుల కుటుంబాలకు ప్రధాని, కేంద్ర హోం మంత్రి సంతాపం తెలిపారు. మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మృతుల కుటుంబాలకు 5 లక్షల పరిహారం ప్రకటించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఘటనా స్థలంలో పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు ముగిసినట్లు జాతీయ విపత్తు సహాయ దళం (ఎన్‌డిఆర్ఎఫ్) సోమవారం తెలిపింది. నలుగురు మృతి చెందినట్లు నిర్ధారించగా, ఇద్దరి మృతదేహాలను సంఘటనా స్థలం నుంచి వెలికితీసినట్లు అధికారులు తెలిపారు.

## గాంధీ ఆసుపత్రి ని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**జయభేరి, సికింద్రాబాద్:**

గాంధీ ఆసుపత్రిలో ఇటీవల నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆసుపతిని సందర్శించారు. గత నెల రోజులుగా కరోనా కేసులు దేశవ్యాప్తంగా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోడీ ఆదేశాల మేరకు తెలంగాణలోని నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆసుపత్రిని పరిశీలించారు. కరోనా సమయంలో గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటును పరిశీలించారు. అనంతరం గాంధీ ఆసుపత్రిలోని కొన్ని విభాగాలలో పెరుగుతూ రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గాంధీ ఆస్పత్రి వైద్య యంత్రాంగం నుండి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సూపరిండెంట్ రాజకుమారితో గాంధీ ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు రోగులకు అందుతున్న వైద్య చికిత్సల గురించి చర్చించారు. ఇటీవల గాంధీ ఆసుపత్రిలో తాగునీటి సరఫరా సరిగా లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూపర్డెంట్ కు సూచించారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ నిర్వహణ లోపం లేకుండా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిటీ స్కాన్, ఎమ్మారై యంత్రాలు పనిచేసే విధంగా చూడాలని రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని సూపరిండెంట్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానని స్పష్టం చేశారు.ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు గాంధీ ఆసుపత్రి వైద్య సిబ్బంది యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా బెల్ట్ అవార్డింగ్ కార్యక్రమం ఘన విజయం



**జయభేరి, దేవరకొండ :**

అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా నిర్వహించిన బెల్ట్ అవార్డింగ్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా మరియు శాస్త్రీయంగా జరిగింది. దేవరకొండలోని పీపీఆర్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన సీనియర్ కరాటే మాస్టర్లు, తల్లిదండ్రులు అభిమానులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో మా అకాడమీకి చెందిన పాత విద్యార్థులు మరియు కొత్త విద్యార్థులు అందరూ కరాటే యూనిఫామ్ ధరించి నిర్వహించిన బ్యాండ్ ర్యాలీతో బహుకంకణంగా ప్రారంభమైంది. శ్రమ, నియమం కరాటేలో ఉన్న పురోగతికి గుర్తుగా విద్యార్థులకు వారి బెల్ట్‌లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ మాజీ జెడ్పీటీసీ ముఖ్య సలహాదారులు మార్పాకుల సురేష్ గౌడ్, దేవరకొండ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సుజిత్ కుమార్ వీరితో పాటు గౌరవనీయమైన సీనియర్ మాస్టర్లు హాజరయ్యారు. సెన్సీ విజయ్ కుమార్ గౌడ్, మాస్టర్ విక్కీ, రంగు గణేష్ గౌడ్, మాస్టర్ సాయి కుమార్, మాస్టర్ గణేష్ నాయక్, మాస్టర్ కేశవ్ గౌడ్, మాస్టర్ మధు, మాస్టర్ శివకృష్ణ గౌడ్, మాస్టర్ రవి, మాస్టర్ చింటూ, ఈ ప్రతిష్టాత్మక అతిథులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, క్రీడలు, ఆత్మ నియంత్రణ, వ్యక్తిత్వ వికాసంలో కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందంటూ ప్రసంగించారు. అయుష్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, చీఫ్ ఇన్స్ట్రక్టర్ సెన్సై టీ. చైతన్య మాస్టర్ తల్లిదండ్రుల సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కరాటే ద్వారా శారీరక బలంతో పాటు, ఆత్మవిశ్వాసం, గౌరవం, ఏకాగ్రత వంటి విలువలు పిల్లల్లో పెరుగుతాయని వివరించారు. కార్యక్రమం అనంతరం స్నేహ భోజనం స్మృతిచిత్రాల సెషన్లతో ఉత్సాహంగా ముగిసింది. అందరికీ ఒక స్మరణీయమైన రోజు అయ్యింది. అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా "ఇక్కడే మార్షల్ ఆర్ట్స్ లో నైపుణ్యం ప్రారంభమవుతుంది."

## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చెయ్యాలి

■ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణం జాతీయ బిసి సంక్షేమ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అలో విద్యార్థి చలోబడి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి దేవరకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి గ్రామాలలో పట్టణాలలో ఉన్న ప్రభుత్వ స్కూళ్లను తల్లిదండ్రులు తోటి విద్యార్థులు అన్ని వర్గాల వారు స్కూళ్లలో పిల్లల్ని చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ స్కూల్లో అన్ని వసతులు సౌకర్యాలు కలిగినటువంటి అర్హత నైపుణ్యత కలిగి విద్యా ప్రమాణాలు ఉన్నవి అందరూ ప్రభుత్వ బడిలో పిల్లల్ని చేర్పించి.

హలో విద్యార్థి చలో బడి అనే కార్యక్రమాన్ని తనవంతుగా అందరూ బాధ్యత వహించి ప్రభుత్వ బడులల్లో బలోపేతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అప్పం వీరయ్య, పున్న వెంకటేష్ నేత, కానుగుల మోహన్, గడ్డం బిక్షమయ్య, ఎండి ఖాదర్ బాబా, గండూర్ లక్ష్మణ్, హెడ్మాస్టర్ చేరుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ దేవరకొండ చేసిన వాఖ్యలపై SC / ST అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**జయభేరి, దేవరకొండ :**




గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున మోహన్,అశోక్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జేఏసీ జనరల్ సెక్రెటరీ అఖిల్ రాథోడ్, నివాసం ఇంటి నెం. 41 / G బ్లాక్ నెం. 6, సింగరేణి కాలనీ, సైదాబాద్, హైద్రాబాద్ నుండి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిన హీరో సూర్య నటించిన 'రెట్రో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటుడు విజయ్ దేవరకొండ గిరిజనుల మనోభావాలు దెబ్బతీసేలా, తీవ్రంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు.

ఆయన 500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా, మినిమమ్ కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారు అనేవ్యాఖ్య ద్వార మా గిరిజన సమాజాన్ని అవమానపరిచారు. అంతేకాకుండా మమ్మల్ని పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చేలా వాఖ్యానించడం జరిగింది. ఈ వ్యాఖ్యలు మా గిరిజనుల ఆత్మ గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ స్టేట్మెంట్ అన్నీ మీడియా మాధ్యమాల్లో ప్రసారం చేయబడింది.

జాతిని ఉద్దేశించి మాట్లాడడం ద్వారా మా సమాజాన్ని అవమానించడం జరిగింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఆన్లైన్ స్క్రీన్షాట్లు వినతిపత్రానికి జత చేయబడ్డాయి ఇవ్వడం జరిగింది.

## అన్నా.. చెల్లెమ్మ ప్రేమ...

**జయభేరి, హైదరాబాద్, జూన్ 16:**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వంకుట్ల తారక రామారావు, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయ విభేదాలు ఇటీవల బయటపడ్డాయి. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా ప్రకటించడం కవితకు నచ్చలేదు. దీంతో డీయర్ డాడీ.. అంటూ కేసీఆర్‌కు ఓ లేఖ రాసింది. పార్టీలోని లోపాలను బయటపెట్టింది. దీంతో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇలాంటి సమయంలో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై కవిత స్పందించడం చర్చనీయాంశమైంది.తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత, కేటీ రామారావు (కేటీఆర్) మధ్య పార్టీ వ్యవహారాలపై విభేదాలున్నాయన్న ప్రచారం నేపథ్యంలో, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కవిత, ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌కు యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) జారీ చేసిన తాజా నోటీసును తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాజకీయ ఉద్దేశంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా కవిత ఆరోపించారు. ఈ సంఘటన రాజకీయ వివాదాన్ని రేకెత్తించడమే కాకుండా, బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో నిర్వహించిన ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు. అయితే, ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో ఏసీబీ, కేటీఆర్‌తోపాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై కేసు నమోదు చేసింది. ఈ కేసులో భాగంగా, ఏసీబీ ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌ను రెండుసార్లు విచారించింది. అలాగే, జనవరి 16న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు కూడా కేటీఆర్ హాజరయ్యారు..తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, మీడియాతో మాట్లాడుతూ, ఈ నోటీసును రాజకీయ ప్రతీకారంగా అభివర్ణించారు. "మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ జారీ చేసిన నోటీసు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కుట్ర తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటీసును మళ్లీ జారీ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా, వారి వైఫల్యాలను ప్రజల ముందు బయటపెడతాం," అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ స్పందన, కవిత-కేటీఆర్ మధ్య విభేదాల పుకార్లను తిప్పికొట్టడమే కాకుండా, బీఆర్ఎస్‌లో ఐక్యతను ప్రదర్శించే ప్రయత్నంగా కనిపిస్తుంది.బీఆర్ఎస్ కోణంలో.. కవిత ఆరోపించినట్లు, ఈ నోటీసు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి జారీ చేసినదిగా భావిస్తున్నారు. ఫార్ములా-ఈ కేసు గతంలోనూ వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ నోటీసు బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలహీనపరచడానికి ఉపయోగపడుతుందని వారు వాదిస్తున్నారు.ఏసీబీ కోణంలో.. ఫార్ములా-ఈ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై చట్టపరమైన విచారణ జరుపుతున్నట్లు పేర్కొంటోంది. కేటీఆర్, అరవింద్ కుమార్‌లపై నమోదైన కేసు ఆధారంగా, విచారణను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా ఏసీబీ భావిస్తుంది.ఈ నోటీసు, తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తుతూ, ఈ నోటీసును రాజకీయ కుట్రగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం, అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గత ప్రభుత్వ లోపాలను బయటపెడుతున్నామని వాదిస్తోంది. ఈ వివాదం, రాబోయే రాజకీయ పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కేటీఆర్‌కు ఏసీబీ జారీ చేసిన తాజా నోటీసు, తెలంగాణ రాజకీయాల్లో మరో వివాదానికి తెర లేపింది. కవిత ఈ నోటీసును రాజకీయ కుట్రగా ఖండించడం, బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతలను మరింత ఉధృతం చేసింది. ఈ ఘటన, రాజకీయాల్లో చట్టపరమైన విచారణలు, రాజకీయ ఉద్దేశాల మధ్య సన్నని గీతను స్పష్టం చేస్తుంది. రాబోయే రోజుల్లో ఈ కేసు ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.



## అమెరికా డిమాండ్లకు నో చెప్పిన భారత్

**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 16:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం 'టేక్ ఇట్ లేదా లీవ్ ఇట్' విధానంతో ముందుకొచ్చినప్పటికీ, భారత్ ఒత్తిడి వ్యూహాన్ని తిరస్కరించి, రెండు దేశాలకూ సమాన ప్రయోజనం చేకూర్చే ఒప్పందం కోసం చర్చలను కొనసాగిస్తోంది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య చర్చలు సంక్లిష్టమైనవని, అన్నీ ఖరారు కాకముందే ఏదీ నిర్ణయించబడదని స్పష్టం చేశారు.డొనాల్డ్ ట్రంప్, అమెరికాతో వాణిజ్యంలో లోటును తగ్గించే లక్ష్యంతో, భారత్‌తో సహా అనేక దేశాలపై భారీ సుంకాలు విధించే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. ఏప్రిల్ 2025లో భారత వస్తువులపై 27% వరకు సుంకాలు విధించిన ట్రంప్, ఈ సుంకాలను మరింత పెంచేందుకు 90 రోజుల గడువు ప్రకటించారు. ఈ గడువు లోపు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్‌పై ఒత్తిడి తెచ్చారు. ట్రంప్, భారత్ అమెరికా వస్తువులపై సుంకాలను పూర్తిగా తొలగిస్తూ ఒప్పందం ప్రతిపాదించిందని పేర్కొన్నారు, కానీ ఈ వాదనను భారత్ ఖండించింది.విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయని, అయితే ఒప్పందం రెండు దేశాలకూ ప్రయోజనకరంగా ఉండాలని స్పష్టం చేశారు. 'అన్నీ ఖరారు కాకముందే ఏదీ నిర్ణయించబడదు,' అని తెలిపారు. ట్రంప్ 'జీరో టారిఫ్' వాదనను తిరస్కరిస్తూ. భారత్, వ్యవసాయం, డెయిరీ, ఆటోమొబైల్ వంటి సున్నితమైన రంగాలలో సుంకాలను తగ్గించడానికి వెనుకాడుతోంది, ఎందుకంటే ఈ రంగాలు దేశీయ రైతులు, పరిశ్రమలకు కీలకమైనవి. అయితే, విమానాలు, లగ్జరీ కార్లు, వైద్య పరికరాలు వంటి అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్ని ఉత్పత్తులపై సుంకాల తగ్గింపును భారత్ పరిశీలిస్తోందని నివేదికలు సూచిస్తున్నాయి.అమెరికా, భారత్‌తో 45 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. దీనిని తగ్గించేందుకు ట్రంప్ భారత్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. 2024 25లో రెండు దేశాల మధ్య వాణిజ్యం 131.84 బిలియన్ డాలర్లకు చేరింది, అమెరికా భారత్‌కు ప్రధాన వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది. అయితే, భారత్ వ్యవసాయ రంగంలో సుంకాల తగ్గింపును వ్యతిరేకిస్తోంది, ఎందుకంటే ఇది దేశీయ రైతుల జీవనోపాధిని ప్రభావితం చేస్తుంది. అంతేకాక, ట్రంప్ యొక్క ఒత్తిడి వ్యూహం భారత్‌లో అసంతృప్తిని కలిగిస్తోంది. ముఖ్యంగా ఆయన భారత్‌పాకిస్తాన్ వివాదంలో జోక్యం చేసుకునే ప్రయత్నాలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది.భారత్, అమెరికాతో వాణిజ్య చర్చల్లో తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడానికి కట్టుబడి ఉంది. గతంలో యూకే, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (EFTA) వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న భారత్, అమెరికాతో కూడా సమతుల్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది. భారత్, జన్యుపరంగా మార్పు చేసిన పంటలు, వైద్య పరికరాల ధరల నియంత్రణ, డేటా స్థానికీకరణ విధానాలపై అమెరికా డిమాండ్లను తిరస్కరించింది. అంతేకాక, అమెరికా సుంకాలకు ప్రతీకారంగా సుంకాలు విధించే బదులు, చర్చల ద్వారా పరిష్కారం కోసం భారత్ ఎంచుకుంది.జూలై 9న ట్రంప్ యొక్క 90 రోజుల సుంకాల విరామం ముగియనుంది, ఇది భారత్‌కు కీలకమైన గడువు. ఈ గడువులోపు ఒప్పందం కుదరకపోతే, భారత ఎగుమతులపై అధిక సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది వజ్రాలు, ఔషధాలు, ఆటో భాగాలు వంటి రంగాలను ప్రభావితం చేయవచ్చు. అయితే, భారత్ తన సుంకాల అంతరాన్ని 13% నుంచి 4%కు తగ్గించే ప్రతిపాదనను పరిశీలిస్తోందని, దీనికి బదులుగా అమెరికా సుంకాల నుంచి మినహాయింపు కోరుతోందని నివేదికలు సూచిస్తున్నాయి. అంతేకాక, భారత్ అమెరికా నుంచి ఎల్ఎన్‌జీ, రక్షణ సామగ్రి దిగుమతులను పెంచే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది.భారత్, ట్రంప్ యొక్క 'టేక్ ఇట్ లేదా లీవ్ ఇట్' వాణిజ్య డిమాండ్లను తిరస్కరించి, సమతుల్య, రెండు దేశాలకూ ప్రయోజనకరమైన ఒప్పందం కోసం చర్చలను కొనసాగిస్తోంది. వ్యవసాయం వంటి సున్నితమైన రంగాలను రక్షిస్తూనే, అమెరికాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. జూలై 9 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ చర్చల ఫలితం భారత్‌అమెరికా ఆర్థిక సంబంధాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది.



# తెలుగోళ్ల పరువు తీస్తుంది అంటూ మంచు లక్ష్మీ పై విమర్శలు

మోహన్ బాబు ముద్దుల కూతరు మంచు లక్ష్మీ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. హోస్ట్ గా కెరీర్ తొలినాళ్లలో అదరగొట్టిన మంచు లక్ష్మీ ఆ తర్వాత నటిగా మారింది. వైవిధ్య మైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులని మెప్పిస్తుంది. ఇదే క్రమంలో హనీరోజ్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ తో కలిసి ఓ సినిమా చేసింది మంచు లక్ష్మీ. ఆ సినిమా పేరు మాన్‌స్టర్. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మంచు లక్ష్మీ కీలక పాత్ర పోషించింది. అలాగే ఈ సినిమాలో మంచు లక్ష్మీ,హనీరోజ్ లెస్బియన్స్ గా నటించారు. అంతే కాదు ఈ సినిమాలో లక్ష్మీ మంచు, హనీ రోజ్ డీప్ లిప్ కిస్ కూడా ఉంది. ఈ మూవీ క్లైమాక్స్ సీన్ లో లక్ష్మీ మంచు, హనీ రోజ్ లిప్ లాక్ సీన్ ఉండగా, ఇంటిమేట్ సీన్స్ లో ఈ ఇద్దరు రెచ్చిపోయి నటించారు. సినిమా వచ్చి చాలా రోజులే అయినా మరోసారి యూట్యూబ్‌లో ఈ మూవీ సీన్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరణ్ జోహార్ హోస్ట్ చేస్తూ నిర్మిస్తున్న ఇండియన్ వర్షెన్ ది ట్రైటర్స్ లో మంచు లక్ష్మీ కీలక పాత్రలో కనిపిస్తుంది. ఉల్లు ఫ్లాట్ ఫామ్ బోల్డ్ స్టార్స్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. అయితే తాజాగా మంచు లక్ష్మీ ఎంట్రీకి సంబంధించిన ఎపిసోడ్ స్ట్రీమ్ కాగా, అందులో ఓ కంటె స్టెంట్ తో మంచు లక్ష్మీ గొడవపడింది. రామాయణంలో రాముడు నీటిలో చూస్తూ పైన ఉన్న చేపని విల్లుతో కొట్టాడని వాదనకి దిగింది. దీంతో ఎవరు ఈమె? ఏం మాట్లాడుతుంది అంటూ నార్త్ ఇండియన్స్ మంచు లక్ష్మీకి సంబంధించిన క్లిప్పింగ్‌ని సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఈవిడ మహాభారత కథని రామాయణంగా మార్చిందని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోలో మంచు లక్ష్మీని చూసిన తెలుగోళ్లు కూడా తెగ తిట్టేస్తున్నారు. ఆ అవతారం ఏంది? ఆ కథేంది? పరువు తీస్తున్నావు కదా అంటూ తిట్టిపోస్తున్నారు.

# ఈసారి కుటుంబ కథలో.. రవితేజ



గత కొన్నేళ్లుగా యాక్షన్, మాస్ సినిమాలు చేస్తున్న హీరో రవితేజ తాజాగా ఓ ఫ్యామిలీ కథలో నటిస్తున్న విషయం తెలిసిందే. కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా ఇటీవలే లాంఛనంగా ప్రారంభమైంది. ఆర్‌టీ76 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం సెట్స్‌పైకి వెళ్లింది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో రవితేజతో పాటు ఇతర ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. రవితేజ శైలి కామెడీ, మాస్ అప్పీల్ కలబోసిన చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇదని, ఈ సినిమా కోసం ఆయన సరికొత్త మేకోవర్‌తో సిద్ధమయ్యారని చిత్ర బృందం పేర్కొంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణ సంస్థ: ఎల్ఎల్‌వీ సినిమాస్, రచనదర్శకత్వం: కిషోర్ తిరుమల.



# చీర కట్టులో జాబిల్లిని మించిన అందం..

10 జనవరి 1990న తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ఓ తెలుగు కుటుంబంలో జన్మించింది అందాల తార ఐశ్వర్య రాజేష్. ఆమె తండ్రి రాజేష్ తెలుగు సినిమా నటుడు. ఐశ్వర్య చిన్నతనంలోనే చనిపోయాడు. ఆమె తల్లి నాగమణి నృత్యకారిణి. ఈ వయ్యారి తల్లిదండ్రుల నలుగురు సంతంలో ఆమె చిన్నది. వీరిలో ఇద్దరు అన్నలు ఆమె యుక్తవయస్సులో మరణించారు. ఆమె తాత అమర్‌నాథ్ కూడా తెలుగు సినిమా నటుడు. ఆమె అత్త శ్రీ లక్ష్మి 500 పైగా తెలుగు చిత్రాల్లో హాస్యనటిగా చేసింది. తిరుపతిలోని శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో, చెన్నైలోని హోలీ ఏంజెల్స్ ఆంగ్లో ఇండియన్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో చదివింది. తమిళనాడులో చెన్నైలోని ఇతిరాజ్ కాలేజ్ ఫర్ ఉమెన్ నుంచి బి.కామ్ లో డిగ్రీ పట్ట పొందింది ఈ వయ్యారి భామ. పేరుకు తెలుగమ్మాయి అయినప్పటికీ ఎక్కువగా తమిళ చిత్రాల్లో మాత్రమే నటించింది ఈ ముద్దుగుమ్మ. అక్కడ ఆమె స్టార్. 2019లో స్పోర్ట్స్ డ్రామా కౌసల్య కృష్ణమూర్తి చిత్రంతో తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసి బ్లాక్ బస్టర్ అందుకుంది. తర్వాత తెలుగులో వరల్డ్ ఫేమస్ లవర్, రిపబ్లిక్ సినిమాలు చేసింది. ఇవి అంతగా మెప్పించలేదు. ఈ ఏడాది పండక్కి ప్రేక్షకుల ముందుకి వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో మరో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ వయ్యారి. ప్రస్తుతం కరుప్పర్ నగరం, మోహన్ దాస్, తీయవర్ కులైగల్ నడుంగ అనే తమిళ సినిమాలతో పాటు ఉత్తరాఖండ అనే ఓ కన్నడ సినిమాలో నటిస్తుంది.



# ఈ అమ్మడు అరాచకం రా బాబూ..

తెలుగు రాష్ట్రాల్లో జనాలు ఎక్కువగా ఫాలో అయ్యేది సీరియల్స్. సినీతారల కంటే ఎక్కువగా సీరియల్ బ్యూటీలకు ఫాలోయింగ్ ఉంటుంది. బుల్లితెరపై నిత్యం కొత్త కొత్త తారలు సందడి చేస్తుంటారు. పాజిటివ్ రోల్స్ తో పాటు నెగిటివ్ షేడ్స్ లో విలన్ పాత్రలతో ఇరగదీస్తుంటారు. ముఖ్యంగా బుల్లితెరపై విలన్ పాత్రలకు ఎంతో డిమాండ్ ఉంటుంది. ఆమె నటించిన సీరియల్ కొన్నిరోజుల క్రితమే ముగిసింది. అందులో ఆమె యాక్టింగ్, లుక్స్ తెలుగువారికి తెగ నచ్చేశాయి. అయితే సీరియల్ కు.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఆమె కనిపిస్తున్న తీరు చాలా విభిన్నం. ఇంతకీ ఆమె ఎవరో గుర్తుపట్టారా..? తనే జగతి మేడమ్.. అలియాస్ జ్యోతిరాయ్. బుల్లితెరపై గుప్పెడంత మనసు సీరియల్ ద్వారా తెలుగువారికి దగ్గరయ్యింది. ఈ సీరియల్లో జగతి మేడమ్ పాత్రలో సహజ నటనతో కట్టిపడేసింది. సీరియల్లో తల్లిపాత్రతో నటించిన ఈ భామ.. ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. సీరియల్లో పద్ధతిగా తల్లిపాత్రలో కనిపించిన జ్యోతిరాయ్.. సోషల్ మీడియాలో మాత్రం విపరీతమైన గ్లామర్ లుక్స్ తో కవ్విస్తుంది. తాజాగా ఈ అమ్మడు చీర కట్టులో గ్లామర్ టచ్ ఇస్తూ ఫోటోలకు ఫోజులకు ఫోజులిచ్చింది. ఒకప్పుడు సీరియల్లో బొద్దుగా కనిపించిన జ్యోతిరాయ్.. ఇప్పుడు నాజుగ్గా మారి గుర్తుపట్టలేనంతగా మారిపోయింది.

# రామ్ చరణ్ భార్య ఏ చేతితో రాస్తుందో చూడండి...



మెగా కోడలు, రామ్ చరణ్ భార్య ఉపాసన గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మెగా కోడలుగా తన బాధ్యతలను నిర్వహిస్తూనే.. మరోపక్క అపోలో హాస్పిటల్ వైస్ చైర్మన్ గా , సోషల్ యాక్టివిటీ గా ఆమె సేవలు అందిస్తుంది ఉపాసన. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ మెగా కోడలు తరచూ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ సంబంధించిన అప్డేట్స్ ఇస్తూ మెగా ఫ్యాన్స్ ను ఖుషి చేస్తూ ఉంటుంది. ఇక గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసనలు పెళ్లయిన 11 ఏండ్లకు తల్లి దండ్రులు అయినా విషయం తెలిసిందే.

2023 జూన్ 20న ఉపాసన పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వగా, ఆ చిన్నారికి క్లింకారా అనే పేరును పెట్టారు. ఇంతవరకు, రామ్ చరణ్ గారాలపట్టి క్లింకార ముఖాన్ని రివిల్ చేయలేదు. అయితే మెగా ఫ్యామిలీ మొత్తం.. క్లింకార వలన అదృష్టం కలిసి వచ్చింది అంటూ పలు ఇంటర్వ్యూలలో చెప్పుకొస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే మెగా అభిమానులు క్లింకార ఫేస్ రివిల్ చేయాలంటూ ఎన్నో రిక్వెస్ట్ లు పెట్టిన ఫలితం లేదు. ఫేస్ చూపించకుండా క్లింకారా ఫొటోస్ ను షేర్ చేస్తూ మెగా ఫ్యాన్స్ లలో క్యూరియాసిటీని పెంచుతున్నారు.

ఇక ఇదిలా ఉంటే అప్పుడప్పుడు ఉపాసనకి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తూ ఉంటాయి. తాజాగా ఉపాసన ఓ ఈవెంట్‌లో లెఫ్ట్ హ్యాండ్‌తో రాస్తున్న వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చూసిన నెటిజన్స్.. ఉపాసన లెఫ్ట్ హ్యాండ్‌తో భలే రాస్తుందిగా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఉపాసనది మంచి హృదయమని, రామ్ చరణ్‌కి తగ్గ జోడి అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక ఉపాసన భర్త రామ్ చరణ్ విషయానికి వస్తే ఆయన ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నారు.చివరిగా గేమ్ ఛేంజర్ చిత్రం ఫ్లాప్ మూటగట్టుకున్న రామ్ చరణ్ ఇప్పుడు పెద్ది సినిమాపై భారీ అంచనాలే పెట్టుకున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com